# On safe return of Shri Nidan Singh

July 18, 2020

# శ్రీ నిదాన్ సింగ్ సురక్షితమైన రాకవిషయమై

జూలై 18, 2020

2020 జూన్ 22 న పక్తియ ప్రదేశంలోని చంకాని జిల్లాలో అపహరణకు గురైన ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన హిందూ, సిక్కు సమాజ నాయకుడు శ్రీ నిదాన్ సింగ్ సచ్‌దేవా ఈ రోజు నిర్బంధం నుండి విడుదలయ్యారు.

శ్రీ నిదాన్ సింగ్ యొక్క సురక్షితమైన రాకకై ప్రయత్నించిన ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వానికి మరియు ఆ ప్రాంత గిరిజన పెద్దలకు మా ప్రశంసలను అందజేస్తున్నాము.

ఉగ్రవాదులు, వారికున్న బాహ్య అండదండలతో అల్పసంఖ్య వర్గ సభ్యులను లక్ష్యంగా చేసుకొని వారిని బాధించడం చాలా ఆందోళన కలిగించే విషయం.

ఇటీవలే భారత దేశం తీసుకున్న నిర్ణయంలో, ఆఫ్ఘనిస్తాన్‌లో భద్రతా బెదిరింపులను ఎదుర్కొంటున్న ఆఫ్ఘన్ హిందూ, సిక్కు సమాజ సభ్యులను భారతదేశానికి తిరిగి రప్పించే ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది.

**క్రొత్త ఢిల్లీ**
**జూలై 18, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release